క్లుప్తంగా

పోలీసుల కవాతు



కవాతులో సీఐలు, ఎస్సైలు

దండేపల్లి: ఎన్నికల నేపథ్యంలో భాగంగా దండేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెల్గనూర్, పాతమామిడిపల్లి, దండేపల్లిలో మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు కృష్ణ, ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి వివాదాలకు, అల్లర్లకు పాల్పడొద్దని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎస్సై ప్రసాద్, ఏఎస్సైలు పాల్, వెంకన్న, సీఆర్పీఎఫ్ బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



పాట పాడుతున్న కళాకారులు, పక్కన ఏసీపీ

బెల్లంపల్లి: వయోజనులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య కోరారు. వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కాంటా చౌరస్తాలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు సదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో గొప్పదన్నారు. నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకునే స్వేచ్ఛ ఉందన్నారు. నిర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలన్నారు. సైబర్ నేరాలపై వివరించారు. పోలీసు కళాబృందం కళాకారులు ప్రదర్శించిన నాటికలు, గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ బన్సీలాల్, ఎస్సైలు ప్రవీణ్, రమేష్, విక్టర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళా' ద్వారా అన్నిరకాల పరీక్షలు



మాట్లాడుతున్న జిల్లా ప్రోగ్రాం అధికారి అనిత

జైపూర్: ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నట్లు జిల్లా ఎన్‌వీబీడీసీ డాక్టర్ అనిత తెలిపారు. మండలంలోని కుందారం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రి లో అందిస్తున్న వైద్య సేవలను మహిళలకు వివరించారు. సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. అనంతరం జైపూ ర్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. స్థానిక వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆస్పత్రుల్లో జరిగే సుఖప్రసవాలు, పల్లెల్లో ప్రజలు అ ందిస్తున్న వైద్యసేవలు, ఆస్పత్రికి వచ్చే రోగులకు అందించే సేవలపై పలు సూచనలు చేశారు.

అసమ్మతి నేతలతో సమావేశం

మందమర్రిరూరల్: పార్టీ కోసం ఎంత కష్టపడినా, సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందంయాదవ్ ఆరోపించారు. స్థానిక హిందూ గార్డెన్‌లో మంగళవారం ఆయన అనుచరులతో పాటు బీఆర్ఎస్ అసమ్మతి నేతలతో సమావేశం నిర్వహించారు. తన అభిమానుల, కుల సంఘం అభీష్టం మేరకు రెండు మూడు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని సదానందం పేర్కొన్నారు.

చిరుధాన్యాలలో పోషకాలు



వంటకాలను ప్రదర్శిస్తున్న అధికారులు

కాసిపేట: చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు తినడం ద్వారా అనేక సూక్ష్మపోషకాలు శరీరానికి అందడంతో పాటు ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతాయని కృషి విజ్ఞానకేంద్రం బెల్లంపల్లి ఆహార విభాగం శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రియా సుగంధి తెలిపారు. మండలంలోని లంబాడితండాలో మంగళవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని కృషి విజ్ఞానకేంద్రం బెల్లంపల్లి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలను ఉపయోగించి వంటల పోటీలు నిర్వహించారు. మహిళలు చేసిన వంటకాలలో పోషకవిలువల ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రోత్సహకాలు అందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సతీష్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, వకుళాదేవి, సుజాత, జ్యోతిలత, ఏంపీపీఎస్ ఉపాధ్యాయులు చిన్నయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యతా దినోత్సవం



జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సీఈవో నరేందర్, ఉద్యోగులు

తాండూర్/బెల్లంపల్లి/మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈవో కే.నరేందర్, ఉద్యోగులు మంగళవారం జెడ్పీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని ప్లెడ్జ్‌ను నిర్వహించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించా రు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేసి, ఉపన్యాస పోటీలను కళాశాలలో నిర్వహించారు. బెల్లంపల్లిలోని తెలంగాణప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీఓఈ)లో జాతీయ ఐఖ్యత దినోత్సవం సందర్భంగా సీఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తాండూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, బోయపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్దార్ వల్లాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.సుమతి, వైస్ ప్రిన్సిపా ల్ కె.శివలీల, పీడీ ఎస్.పద్మ, యూనిట్ ఆఫీసర్లు వి.స్వప్న, ఎం.జ్యోతి, ఎన్ఎస్ఎస్ మెంబర్లు టి.రమాదేవి, ఏ.భాగ్యలక్ష్మి, వి.దివ్య, కె.అంజలి పాల్గొనగా బెల్లంపల్లిలో సీఓఈ వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, జేవీపీ కొక్కుల రాజేశ్వర్, ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, రామారావు, శ్రీరామవర్మ, రమే శ్, శ్యామ్ సుందర్, తాండూర్‌లో ఎంపీడీవో ప్రవీ ణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, ఉపాధ్యాయులు సుధా పరిమళ, లత, కుమారస్వామి, అంగన్‌వాడీ టీచర్లు పూలవతి, భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



తెలంగాణ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల అవగాహన ర్యాలీ

సీహెచ్‌పీలో ఐక్యతా దినోత్సవం

శ్రీరాంపూర్: సింగరేణి సీహెచ్‌పీలో జాతీయ ఐక్యతా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉద్యోగులకు ఉదయం డ్యూటీలకు హాజరైన సమయంలో డీజీఎం వెంకటేశ్వర్‌రావు ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లబాయ్‌పటేల్ కృషి ఫలితంగానే దేశం సమైక్యతంగా ఉందన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి రక్షణతో కూడిన బొగ్గు రవాణా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు మోహన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

దండేపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ, మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేంసాగర్‌రావు కోరారు. దండేపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దండేపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్‌తో పాటు, మండలంలోని వెల్గనూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ప్రేంసాగర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీని వాస్, ఎంపీటీసీలు శ్రీనివాస్, నవీన్, కమలాకర్, సర్పంచ్‌లు చంద్రకళ, శంకరయ్య, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: పట్టణంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతానికి చెందిన సుమారు 300మంది యువకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి ప్రేమ్‌సాగర్‌రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



దండేపల్లి: కాంగ్రెస్‌లో చేరిన వారితో ప్రేంసాగర్‌రావు

'కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి'

మంచిర్యాలటౌన్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. జిల్లా కేంద్రంలోని 34వ వార్డులో, హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో గడపగడపకూ వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావును గెలిపించాలని కోరారు.

వరదాచార్యుల వర్ధంతి

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయం ఎదుట గల అభినవ పోతన బిరుదాంకితులు వానమామలై వరదాచార్యుల 30వర్ధంతి వేడుకలను మంచిర్యాల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రచయితలు, కవులు, ఉపాధ్యాయులు వరదాచార్యుల విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వై.సత్యనారాయణను సన్మానించారు.

భీమినికి బస్సు నడపాలి

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల బస్‌స్టేషన్ నుంచి భీమినికి బస్సు నడపాలని పలువురు కోరారు. ఆర్టీసీ డయల్ యువర్ డీఎం ద్వారా మంగళవారం ఇంతియాజ్, రాజ్‌కుమార్‌తో మరో ప్రయాణికుడు భీమినికి బస్సు లేకపోవటంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను డీఎం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం బస్సులు అందుబాటులో లేవని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు.

జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రచారం



గౌతమినగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్: మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని 29, 30వ వార్డుల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్ కతీజాబి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమెను 29వ వార్డు బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వార్డు కౌన్సిలర్ చైతన్య రెడ్డి, నాయకులు సత్యపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి విజయాన్ని అందించాలని ప్రచారం చేశారు. పూదరి శంకరయ్య, సోగాల కిష్టయ్య, మొగిళి, సామల బుచ్చయ్య, స్థానికులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే పీడీయాక్ట్ నమోదు

- జైపూర్ ఏసీపీ మోహన్



మాట్లాడుతున్న ఏసీపీ మోహన్, సీఐ రమేశ్‌బాబు

జైపూర్: ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి గొడవలకు దిగినా, అల్లర్లు సృష్టించినా రౌడీ షీటర్లపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని జైపూర్ ఏసీపీ మోహన్ తెలిపారు. జైపూర్ అసిస్టెంట్ కమిషనరేట్ పరిధిలో గల శ్రీరాంపూర్, జైపూర్, భీమారం పోలీస్‌స్టేషన్లకు సంబంధించిన రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లకు మంగళవారం స్థానిక అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ సీఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 40మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. రౌడీ షీటర్ల జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుకున్నారు. గతంలో పలు కేసుల్లో నింధితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తిని వీడి, మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. తీరు మారకపోతే కేసులు తప్పవని పీడీ యాక్ట్‌లు సైతం పెట్టేందుకు వెనుకాడబోమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ఉండి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు. సమావేశంలో ఎస్సైలు ఉపేందర్‌రావు, రాజేశ్, రాజవర్ధన్, నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి

బెల్లంపల్లి: బీజేపీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయాన్ని టేకులబస్తీలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బీజేపీ ఎన్నికల కార్యాలయం నుంచే నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కూడా విజయం సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా తన విజయానికి కృషి చేయాలని కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణదేవరాయలు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్, నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి వెడ్మ బొజ్జు



బాదంపల్లిలో కార్యకర్తలతో ర్యాలీ

జన్నారం: సంవత్సరాల కాలంగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి, తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. మండలంలోని బాదంపల్లి, రేండ్లగూడ, జన్నారం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ధి జరుగుతుందన్నారు. ఆదరించి గెలిపిస్తే అండగా ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, నాయకులు లక్ష్మీనారాయణ, రమేశ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

'పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి'

మంచిర్యాలక్రైం: ప్రజల భద్రతే లక్ష్యంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని స్థానిక సీఐ రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలను పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై జగదీష్, బ్లూ కోర్ట్ సిబ్బంది, కళాబృందం, తదితరులు పాల్గొన్నారు.

బూర్గుపల్లిలో డప్పులతో ర్యాలీ




ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

భీమారం: చెన్నూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాల్కసుమన్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం భీమారం మండలం బూర్గుపల్లిలో డప్పు చప్పుల్లతో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ బుక్యాతిరుమల, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, సర్పంచ్ రమాదేవి పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట, దుగ్నెపల్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి బాల్క సుమన్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ గడపగడపకూ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రత్న మంజుల, తిరుపతిరెడ్డి, బుర్ర రాకేష్‌గౌడ్, జెడ్పీటీసీ మోతె తిరుపతి, రైతుబంధు మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



బెల్లంపల్లి: తాండూర్, బెల్లంపల్లి మండలాల యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. తిరుమల హిల్స్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యువకులు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. తాండూర్ మండలం నుంచి 100మంది, బెల్లంపల్లి మున్సిపాలిటీ నుంచి 50మంది యువకులు, వయోజనులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంగపతి సురేష్, మాసాడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం జాతీయ నాణ్యతా ప్రమాణాల ధృవీకరణ కోసం సంసిద్ధతా సమావేశం జరిగింది. వైద్య, ఆరోగ్య శాఖ మంచిర్యాల డివిజన్ అధికారులు సీహెచ్‌ఓ రామ్మూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ కీటక జనిత, జాతీయ అయోడిన్ లోప అనర్థాల నియంత్రణ, వ్యాధి నిరోధక టీకాలు, జాతీయ క్షయ నిర్మూలన, జాతీయ కుష్టు నిర్మూలన, హెచ్‌ఐవీ, ఎయిడ్స్, పాఠశాల ఆరోగ్యం, జాతీయ అసాంక్రమిక వ్యాధులు, వ్యాధుల నిఘా, మానసిక ఆరోగ్యం, వయోవృద్ధుల ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ గురించి ఏఎన్ఎంలకు తెలియజేశారు. సమావేశంలో హెచ్ఈఓ రఘుపతి, సూపర్‌వైజర్ పద్మ, జిల్లా నాణ్యతా ప్రమాణాల మేనేజర్ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఎంఎల్‌హెచ్‌పీ సాయిప్రసన్న, ఫార్మసిస్ట్ రమాదేవి, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి



నివాళులర్పిస్తున్న కొక్కిరాల సురేఖ

మంచిర్యాలటౌన్/భీమారం/బెల్లంపల్లి/కాసిపేట: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో, బెల్లంపల్లి, భీమారం, కాసిపేట మండల కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బెల్లంపల్లిలో రాష్ట్ర మాజీ మంత్రి, బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్, జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మండలాల్లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విఫలం

- బీజేపీకి ఓటెయ్యండి
- జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్



సీసీసీ కార్నర్ వద్ద బాధితులకు సంఘీభావం

నస్పూర్: పట్టణ పరిధిలోని అర్హులైన పేదలకు ఇల్ల స్థలాల పట్టాలు ఇప్పించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు విఫలమయ్యారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. సీసీసీ కార్నర్ వద్ద నకిలీ పట్టాలు పొందిన బాధితులు ధర్నా నిర్వహించగా వారికి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. పట్టణంలోని అర్హులైన పేదలకు 2013సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నకిలీ పట్టాలు ఇప్పించి, వారికి స్థలాలు చూపించకుండా మోసం చేశారని ఆరోపించారు. వారికి న్యాయం చేయడంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు విఫలమయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అగల్డ్యూటీ రాజు, పట్టణ కన్వీనర్ సత్రం రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఈర్ల సదానందం, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కొండ వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల పట్టణ సమస్యలు తీరాలంటే బీజేపీకి ఓటు వేసి ఒకసారి అవకాశం కల్పించాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాతగర్మిళ్లలో ఇంటింటికి వెళ్లి, బిజెపి పార్టీ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపికే ఓటు వేయాలని కోరారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు



శ్రీరాంపూర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్/శ్రీరాంపూర్/మందమర్రిరూరల్: కార్మికవర్గ హక్కులే లక్ష్యంగా ఆవిర్భవించిన ఏఐటీయూసీ ఆరిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఆ యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్ వద్ద యూనియన్ డెప్యూటీ ప్రధాన కార్యదర్శులు వీరబద్రయ్య, ముస్కె సమ్మయ్య ఆ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. రామకృష్ణాపూర్‌లో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండీ.అక్బర్‌అలీ జెండా ఆవిష్కరించారు. మందమర్రిలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ జెండా ఆవిష్కంచారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్‌లో ఆ యూనియన్ ఏరియా కార్యదర్శి మారుపల్లి సారయ్య, ఫిట్ సెక్రటరీలు గునిగంటి నరసింహారావు, ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ అధ్యక్షుడు రవీందర్ పాల్గొనగా, రామకృష్ణాపూర్‌లో యూనియన్ బ్రాంచి కార్యదర్శి ఆంజనేయులు, ఇప్పకాయల లింగయ్య, పాల్, మందమర్రిలో ఆ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వాహనాలు తనిఖీ

భీమారం: మంచిర్యాల–చెన్నూరు జాతీయ రహదారిపై భీమారం సమీపంలో మంగళవారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్సై శంకుతలతో పాటు సీఆర్‌పీఎఫ్ పోలీసులు వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు.

'నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం'

పాతమంచిర్యాల: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు లిక్కర్ స్కాంలో ఈడీ, సీబీఐ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్రప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఈడీ, సీబీఐ బీజేపీ అనుబంధ సంస్థలుగా మారిపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని విమర్శించారు.

మండల సమావేశం వాయిదా

దండేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో మంగళవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ శ్రీనివాస్, ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో సమావేశ నిర్వహణకు కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో మల్లేశం ప్రకటించారు.

పత్తి పంటపై అవగాహన

లక్సెట్టిపేట: మండలంలోని జెండా వెంకటాపూర్‌లో జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంటపై అవగాహన కల్పించారు.

'అసాంఘిక శక్తులకు సహకరించొద్దు'

కోటపల్లి: సంఘ విద్రోహశక్తులకు శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులకు సహకరించొద్దని ఎస్సై సురేష్ అన్నారు. వెంచపల్లిలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. మావోయిస్టులకు సహకరించొద్దని, సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం తెలంగాణ మహరాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలను సందర్శించి జాలర్లతో మాట్లాడారు. చెన్నూర్ ఎస్సై ప్రసాద్, ఆర్ఎస్సై శివ, స్పెషల్‌పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

వేమనపల్లి: మండలంలోని మంగెనపల్లికి చెందిన 150మంది నాయకులు, కార్యకర్తలు నీల్వాయి ఎంపీటీసీ సంతోష్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాబీర్‌ఆలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.